ఆధ్యాత్మిక అమృతవాహిని

# శ్రీ రామకృష్ణ ప్రభ

ఫిబ్రవరి 2015

వెల: ₹10






**భక్తుడు :** మహాశయా! పరలోకం ఎలా ఉంటుంది?

**శ్రీరామకృష్ణులు :** మనిషి అజ్ఞానంలో ఉన్నంతవరకు, అంటే భగవంతుని ప్రాప్తించుకోనంత వరకు మళ్ళీ మళ్ళీ జన్మలు ఎత్తుతూనే ఉండాలి. కానీ జ్ఞానం చేకూరాక ఈ ప్రపంచానికి తిరిగి రానక్కరలేదు; మర్త్యలోకానికే కాదు, మరే లోకానికీ పోనక్కరలేదు.

కుమ్మరివాడు కుండలు ఎండబెడతాడు. వాటిలో కాల్చిన కుండలు, పచ్చి కుండలు ఉండడం గమనించి ఉంటారు. ఆవులు, మేకలు వాటి మీద నడచిపోతే కొన్ని కుండలు పగిలిపోతాయి. కాల్చిన కుండలు పగిలిపోతే వాటిని కుమ్మరి అవతల పారేస్తాడు, వాటితో ఏ ప్రయోజనమూ ఉండదు. కానీ పగిలిన పచ్చి కుండలను సేకరిస్తాడు; మట్టిముద్ద చేసి కుమ్మరి సారెలో పెట్టి మళ్ళీ దానితో కొత్త కుండలు తయారుచేస్తాడు. అదే విధంగా భగవద్దర్శనం కానంతవరకు కుమ్మరివాడి చేతిలో పడవలసిందే, అంటే ఈ లోకానికి మళ్ళీ మళ్ళీ రావలసిందే.

జ్ఞానికంటూ కొన్ని లక్షణాలు ఉన్నవి. జ్ఞాని ఎవరికీ హాని కలిగించడు, పిల్లవాడిలా అయిపోతాడు. ఇనుప కత్తి పరుసవేదిని తాకితే అది బంగారు కత్తిగా మారిపోతుంది. బంగారు కత్తితో ఖండించలేం. అదేవిధంగా జ్ఞానిలో క్రోధం, అహంకారం ఉన్నట్లు కనబడవచ్చు. కానీ వాటివల్ల ఎలాంటి హానీ ఉండదు.

చిన్న బిడ్డకు దేనిపట్లా అనురక్తి ఉండదు. ఇసుకతో ఇల్లు కడతాడు, ఎవరైనా ఆ ఇంటిని తాకితే చాలు ఏడ్వనారంభిస్తాడు. కాసేపట్లో అతడే దాన్ని పడగొడతాడు. ఈ నిమిషం దుస్తులపట్ల ఎంతో మోజు కలిగి ఉంటాడు; 'మా నాన్న కొని ఇచ్చాడు, ఎవరికీ ఇవ్వను' అంటాడు. మరునిమిషం ఒక బొమ్మను ఇస్తే, దుస్తులు వదలిపెట్టేస్తాడు.

విజ్ఞానం అంటే విశేష జ్ఞానం. కొందరు పాలను గురించి విని ఉంటారు, కొందరు పాలను చూసి ఉంటారు, మరికొందరు పాలను త్రాగి ఉంటారు. కేవలం విన్నవాడు అజ్ఞాని. చూసిన వ్యక్తి జ్ఞాని. త్రాగిన వ్యక్తే విజ్ఞాని. భగవంతునితో అత్యంత సన్నిహిత బంధువులా మాట్లాడటమే విజ్ఞానం. ❖

**శ్రీరామకృష్ణ ప్రభ**
రామకృష్ణ మఠం, దోమల్‌గూడ, హైదరాబాదు-500 029
ఫోన్: 040-27667799, సెల్: 8801849494
E-mail : sriramakrishnaprabha@gmail.com
నిర్వాహక సంపాదకులు: స్వామి జ్ఞానదానంద
సంపాదకులు: స్వామి పరిజ్ఞేయానంద

## లోపలి పేజీల్లో...


6 సంపాదకీయం
పరమశివుని ప్రతిరూపం పరమహంస

8 గోరుముద్ద
ఒక్క అణా!

9 శివుడు లేని చోటెక్కడ?

10 పలికెడిది భాగవతం
కాలగతి వింతయై వచ్చె!

12 సాధనకు సూచనలు

13 మన సంస్కృతి
మన నాట్య సంప్రదాయాలు

15 నటనల భ్రమయకు నా మనసా!

16 పరిప్రశ్న

17 రామకృష్ణ భక్తి సూత్రాలు

18 'శివం' సత్యం... సుందరం

20 సాఫల్యతకు సాధనం!

21 ధీరవాణి
భావితరాలకు ప్రత్యక్ష నిదర్శనం

22 ఆయనే మార్గం! ఆయనే గమ్యం!!

24 త్రిభాషా సూత్రం!

26 చరిత్రకెక్కిన త్యాగం

27 యువవాణి
అవమానాల అంధకారంలో ఆశాకిరణాలు

28 వేళకు ముందే వసంతం

30 జీవనోద్యానంలో మానవతా పరిమళాలు
తల్లులకు ఆదర్శం / పాలు-రక్తం

33 ముందుకు సాగిపో!

35 మహాపురుషుని సాన్నిధ్య స్మృతులు

36 భగవద్గీత - సద్గుణ సుధ
నిత్యం విందాం ఈ గీతం!

37 జీవన వేదం - స్వామీజీ కథల సారం
కావాల్సింది కరుణే!/వదలకుండా పట్టుకొనేది!

38 బొమ్మల కథ
అన్నపూర్ణేశ్వరి ఆవిర్భావం

42 వికాస మంత్రాలు


ఈ సంచికలోని రచయిత(త్రు)ల అభిప్రాయాలు వ్యక్తిగతమైనవి. సంపాదకులు గానీ, హైదరాబాద్ రామకృష్ణ మఠం గానీ వాటికి బాధ్యత వహించజాలరు. – సంపాదకులు

### శ్రీరామకృష్ణ ప్రభ చందాదారులకు విన్నపం

*ప్రియ పాఠకులారా!*

- **'శ్రీరామకృష్ణ ప్రభ' పత్రిక కవరు మీద చిరునామాకు పైన మీ చందా నంబరు, కుడి వైపున మీ చందా గడువు ముగిసే నెల ఉంటాయి. మీ చందా గడువు పూర్తయ్యే నెలకు ముందుగానే సొమ్మును చెల్లించి చందాను పునరుద్ధరించుకోండి.**
- **మీ ఉత్తర ప్రత్యుత్తరాలన్నింటిలో తప్పనిసరిగా చందా నంబరు పేర్కొనాల్సిందిగా మనవి.**
- **మీ చిరునామా మారిన పక్షంలో 7వ తేదీ లోగా మాకు తెలియపరచినట్లయితే, వచ్చే నెల సంచిక నుండి మీ కొత్త చిరునామాకు పంపబడును.**
- **ప్రతీ నెల 26 లేదా 27వ తేదీల్లో పత్రిక పోస్ట్ అవుతుంది. మీకు పత్రిక 15వ తేదీ లోపుగా చేరనట్లయితే, వెంటనే మాకు తెలియజేయగలరు.**

శ్రీరామకృష్ణ ప్రభ ద్వారా అవిచ్ఛిన్నంగా సేవలు అందించాలన్నదే మా ఆకాంక్ష. అందుకు మీ సహకారం కోరుతూ.... – సర్క్యులేషన్ మేనేజర్


KCP CEMENT
CONCRETE CEMENT
Since 1958

With Best Compliments From
CHAIRMAN & MANAGING DIRECTOR
THE KCP LIMITED
KCP కంపెనీ వారు "శ్రీరామకృష్ణ ప్రభ" మాసపత్రికను
1000 గ్రంథాలయాలకు స్పాన్సర్ చేశారు

KCP Sreshtaa CEMENT
THE NEW GENERATION CEMENT

**Cement Marketing Division :** Plot No. 10, Gayatri Hills, MP & MLA's Colony, Road No. 10 C, Jubilee Hills, HYDERABAD - 500033.
Tel : 040-2325 3503 to 505, Fax : 2325 3500, Cell : +91 99895 97775 / 9866305145, E-mail : ramakrishna.k@kcp.co.in
**Registered Office :** No. 2, Dr.P.V.Cherian Crescent, Egmore, CHENNAI - 600 008. Tel : 044 66772668, Fax: 044 66772620, CIN L65991TN1941PLC001128

సంపాదకీయం

# పరమశివుని ప్రతిరూపం పరమహంస

భగవాన్ శ్రీరామకృష్ణులను 'సర్వదేవదేవీ స్వరూపులు'గా ఆయన సన్న్యాస శిష్యులు, గృహస్థ భక్తులు ఆరాధించారు. నేటికీ అసంఖ్యాక భక్తులు ఆరాధిస్తూ ఉన్నారు. శ్రీరామకృష్ణుల వద్దకు వచ్చిన భక్తులు – శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, మహావిష్ణువు, జగన్నాథుడు, శివుడు, దుర్గ, కాళి, రాధ, సీత, హనుమంతుడు, చైతన్య మహాప్రభు, గురునానక్, ఏసుక్రీస్తు, మహమ్మద్ ప్రవక్త... ఇలా తమ తమ ఇష్ట దైవాలను దర్శించారు. అయితే, ఒకే అవతారంలో ఇంతమంది దేవతామూర్తులు కొలువై ఉండడం అసంభవమనిపిస్తుంది. భగవంతునికి అసంభవ మనేది ఏముంటుంది? భగవంతుడు సంకల్పిస్తే ఒకే రూపంలో ముక్కోటి దేవతామూర్తులనూ, ముక్కోటి దేవతామూర్తుల్లో ఒకే రూపాన్నీ దర్శింపజేయగలడు.



శ్రీరామకృష్ణులు వివిధ మత సాధనలను అనుష్ఠించి ఆయా దేవతామూర్తులను ప్రత్యక్షం చేసుకొన్నారు. ఆయన దర్శించిన దేవతామూర్తులందరూ ఆయనలో ఐక్యమయ్యారు. అందువల్ల శ్రీరామకృష్ణుల వద్దకు వచ్చిన భక్తులు తమ తమ ఇష్టదైవాలను ఆయనలో దర్శించారు. అందుకే స్వామి వివేకానంద ఆయనను అవతార వరిష్ఠునిగా స్తుతించారు.

శ్రీరామకృష్ణులలో శివుణ్ణి దర్శించిన భక్తుల గురించి; శివునిలో శ్రీరామకృష్ణులను దర్శించిన భక్తుల గురించి తెలుసుకుందాం:

- శ్రీరామకృష్ణులు దక్షిణేశ్వరంలో తమ గది వసారాలో పచార్లు చేస్తూ ఉండగా మథుర్‌నాథ్ ఆయనలో శివుణ్ణీ, కాళీమాతనూ దర్శించారు.
- వైకుంఠనాథ్ అనే భక్తుడు 'నేను పరమశివుణ్ణి ధ్యానిస్తున్నప్పుడు మిమ్మల్నే దర్శిస్తున్నాను. మీరు సాక్షాత్తూ ఆ పరమేశ్వరులే!' అని శ్రీరామకృష్ణులకు తెలిపాడు.
- స్వామి శివానంద (మహాపురుష్) మహరాజ్ కాశీ విశ్వనాథుణ్ణి దర్శిస్తూ ఉండగా కొంతసేపటికి కాశీ విశ్వనాథుడి స్థానంలో శ్రీరామకృష్ణులు ప్రత్యక్షమయ్యారు.
- శ్రీరామకృష్ణులు తన దేహాన్ని చూపుతూ 'ఇది స్వయం భూలింగం. అంతేకానీ శిల్పి రూపొందించిన విగ్రహం కాదు' అని స్వామి బ్రహ్మానంద(రాజా)మహరాజ్‌తో అన్నారు.
- రామకృష్ణ సంఘ 11వ సర్వాధ్యక్షులైన పూజ్య స్వామి గంభీరానందజీ మహరాజ్ అమర్‌నాథ్ శివుణ్ణి దర్శించడానికి వెళ్ళినప్పుడు అక్కడ శివలింగం స్థానంలో శ్రీరామకృష్ణులను దర్శించి, భావపరవశులయ్యారు.

ఇలా ఎంతోమంది భక్తులు రామకృష్ణునిలో శివుణ్ణీ , శివునిలో రామకృష్ణులనూ దర్శించారు. అయితే, శ్రీరామకృష్ణుని రూపంలో శివునిలా నుదుటిపై త్రినేత్రం లేదు; గరళ(నీల)కంఠం లేదు; మెడలో సర్పం లేదు; చేతిలో త్రిశూలం లేదు, డమరుకం లేదు. అలాంటప్పుడు శ్రీరామకృష్ణులను శివునిగా ఎలా భావించగలం? అందుకు పరమహంస గుణవిశేషాలను విశ్లేషిస్తే పరమేశ్వరుని ప్రతిరూపమే పరమహంస అని అవగతమవుతుంది.

**త్రినేత్రం... మనోనేత్రం:** శివుడి త్రినేత్రం మానవుని అజ్ఞానాంధకారాన్ని పోగొట్టి జ్ఞానప్రకాశాన్నిస్తుంది. త్రినేత్రం జ్ఞానానికీ, సర్వజ్ఞత్వానికీ ప్రతీక. శ్రీరామకృష్ణ కథామృత రచయిత మహేంద్రనాథ్ గుప్త (మ) ఆంగ్ల విద్యనభ్యసించిన విద్యావంతుడు. పుస్తక జ్ఞానమే నిజమైన జ్ఞానమన్న అజ్ఞానంలో ఉన్న ఆధునికుడు. 'మ' శ్రీరామకృష్ణులను దర్శించినప్పుడు 'నీకు వివాహం అయిందా? పిల్లలున్నారా?' అని ప్రశ్నించారు. 'వివాహమైంది, ఒక కుమారుడున్నాడు' అని 'మ' బదులిచ్చాడు. 'నీ భార్య విద్యాశక్తా, అవిద్యాశక్తా?' అని శ్రీరామకృష్ణులు అడిగారు. అతడు వెంటనే 'ఆమె అజ్ఞాని' అని అన్నాడు. శ్రీరామకృష్ణులు 'అయితే నువ్వు మహాజ్ఞానివన్నమాట!' అని అన్నారు. అప్పుడు 'మ' తన అజ్ఞానానికి చింతించాడు.

అనంతర కాలంలో మహేంద్రనాథ్ 'భగవంతుణ్ణి తెలిపేదే నిజమైన జ్ఞానమనీ, మిగతాదంతా అజ్ఞానమేనన్న శ్రీరామకృష్ణుల బోధలు నాలోని అజ్ఞానాన్ని పటాపంచలు చేశాయి' అని తన స్మృతులను తెలిపారు. అలాగే శ్రీరామకృష్ణులు

ఎవరినైనా చూడగానే గాజుబీరువాలో ఉన్న వస్తువులను చూసినంత స్పష్టంగా వారి మనోభావాలను గ్రహించేవారు. వారి పూర్వజన్మలను కూడా విశదపరిచేవారు. ఇది వారి సర్వజ్ఞత్వానికి నిదర్శనం. ఇలా శ్రీరామకృష్ణులు తన మనోనేత్రంతో ఎంతో మంది భక్తుల అజ్ఞానాన్ని, అపోహలను, భ్రమలను పోగొట్టారు.

**విషపానం... పాపహరణం:** క్షీరసాగర మథనంలో ఉద్భవించిన హాలాహలాన్ని చూసి అందరూ భయపడి పారిపోతే శివుడు దాన్ని సేవించి అమరనాథుడయ్యాడు. అలాగే, సమాజంచే ఏవగించబడిన దీనుల, పతితుల పాపాలను స్వీకరించి దీననాథులయ్యారు శ్రీరామకృష్ణులు.

శ్రీరామకృష్ణులు గిరీష్ చంద్రఘోష్, నటి వినోదిని మొదలైన పతితుల్ని పావనుల్ని చేశారు. కాలాంతరంలో గిరీష్ చంద్రఘోష్ "నేను ఈ భూమ్మీద చేయని పాపమంటూ ఏదీ లేదు. నా పాపాలన్నీ శ్రీరామకృష్ణులు స్వీకరించి నన్ను పవిత్రుణ్ణి చేశారు. అందరూ పాపప్రక్షాళన కోసం గంగలో స్నానం చేస్తారు. కానీ నేను గంగలో స్నానం చేస్తే, గంగామాతే పవిత్రమయ్యేంత పునీతునిగా చేశారు శ్రీరామకృష్ణులు" అని గురుదేవుల అనంతకృపను వివరించాడు.

అలాగే పాండురోగంతో బాధపడుతున్న ఒక దీనుడు తన వ్యాధిని నయం చేయమంటూ శ్రీరామకృష్ణులను ప్రార్థించాడు. శ్రీరామకృష్ణులు అతడి దేహాన్ని స్పృశించగానే వ్యాధి నయమైంది. విషపానం చేయడం వల్ల శివుడి కంఠం నీలంగా మారితే, పతితుల పాపాలను స్వీకరించినందు వల్ల శ్రీరామకృష్ణుల కంఠంలో వ్రణం ఏర్పడింది. ఆయనే స్వయంగా 'నేను పతితుల పాపాలను స్వీక రించినందు వల్లే నాకీ గొంతులో వ్రణం ఏర్పడింది' అని అన్నారు.

**పశు ప్రవృత్తి... అసురగుణ నివృత్తి:** శివుడు సర్పభూషణుడు, చర్మాంబరధరుడిగా ప్రతీతి. శివుడు పాములనూ, పులి చర్మాన్నీ ధరించి, పశుప్రవృత్తి నిర్మూలనకు ప్రతీకగా నిలిచాడు. అలాగే శ్రీరామకృష్ణులు మనిషిలోని కామ క్రోధ మదాలనే అసురగుణాల నివృత్తికి నిదర్శనంగా నిలిచారు.

తర్కశాస్త్రంలో నిష్ణాతుడైన గౌరీపండితుడు ప్రతివాదితో వాదన ప్రారంభించే ముందు 'హా రే రే రే' అంటూ గర్జించేవాడు. అందువల్ల అతడితో వాదించడానికి పండితులు భయపడేవారు. ఒకసారి శ్రీరామకృష్ణుల వద్దకు వచ్చిన అతడు అలాగే గంభీర స్వరంతో గర్జించాడు. అప్పుడు శ్రీరామకృష్ణులు అతడి కన్నా గంభీరంగా గర్జించారు. చివరికి అతడు శ్రీరామకృష్ణులలాగా గర్జించలేక తన ఓటమిని అంగీకరించాడు. ఆ విధంగా శ్రీరామకృష్ణులు అతడిలో ఉన్న మదాన్ని అణిచారు. అప్పటి నుండి గౌరీపండితుడు భగవద్ధ్యానంలో జీవితాన్ని గడిపాడు.

అలాగే 'హిందూ పేట్రియాట్' పత్రికా సంపాదకుడైన బాబూ కిష్టోదాస్‌పాల్; మహిమాచరణ్ చక్రవర్తి; ప్రతాప్‌చంద్ర హాజ్ర మొదలైనవారిలోని పాశ్చాత్యభావాల ప్రభావం, పాండిత్య అహంకారం, కీర్తికాంక్ష, కామ కాంచనాలనే అసురగుణాలను తొలగించి పరమాత్ముని వైపు పయనించేలా తీర్చిదిద్దారు.

**త్రిశూలం... త్రిగుణాలు:** శివుని చేతిలోని త్రిశూలం సత్త్వ రజ తమో గుణాలకూ; సృష్టి స్థితి లయాలకూ; దుర్జనులను సంహరించడానికీ ప్రతీక. మనిషిని బంధించేవి సత్త్వ రజ తమో గుణాలనే సంకెళ్ళు. తమోగుణం – ఇనుప సంకెల, రజోగుణం – వెండి సంకెల, సత్త్వగుణం – బంగారు సంకెల. ఏ సంకెలైనా బంధించేదే! అందుకే 'ముక్తిని పొందడానికి త్రిగుణాలకు అతీతం కావాలి' అని అన్నారు శ్రీరామకృష్ణులు.

దేవేంద్రనాథ్ టాగూర్, ఈశ్వరచంద్ర విద్యాసాగర్, బంకిమ్ చంద్ర ఛటర్జీ లాంటి మహా పండితులను, ప్రఖ్యాత సమాజ సేవకులను, ప్రసిద్ధ రచయితలను కలవడానికి వెళ్ళేవారు శ్రీరామకృష్ణులు.

దేవేంద్రనాథ్ టాగూర్ గురించి 'అతడు మంచివాడే కానీ అతడింకా బంధాల నుండి విముక్తుడు కాలేదు' అన్నారు. బంకిమ్ చంద్రతో 'భగవంతునిపై భక్తి లేకుండా సేవ చేస్తే పేరుప్రతిష్ఠల వైపు మనస్సు పరుగెడుతుంది' అని చెప్పారు. విద్యాసాగర్‌ను చూసి 'గ్రద్ద ఆకాశంలో ఎంత ఎత్తున ఎగురుతున్నప్పటికీ నేల మీద కుళ్ళిన కళేబరాలనే చూస్తుంది. అలాగే భగవద్భక్తి లేని పండితుడు ఎన్ని శాస్త్రాలు చదివినా అతడి మనస్సు కామ కాంచనాల పైనే ఉంటుంది' అని గుర్తుచేశారు.

అందుకే శ్రీరామకృష్ణులు "నేను సాధకుడననే భావన సత్త్వగుణ సంకెల; దీనులకు సహాయం చేస్తున్నాననే భావన రజోగుణ సంకెల; పండితుడైనప్పటికీ మనస్సులో కామ కాంచన వాసనలు తమోగుణ సంకెల. ఈ త్రిగుణాలకు బందీ కాకుండా జాగ్రత్త వహించాలి" అని హెచ్చరించారు.

**మహేశ్వర సూత్రాలు... కథామృతం:** డమరుకం భగవద్వాక్య శబ్దానికి ప్రతీక. శివుడు నృత్యం చేస్తూ డమరుకాన్ని పద్నాలుగు సార్లు మోగించినప్పుడు వెలువడిన పద్నాలుగు శబ్దాలనే 'మహేశ్వర సూత్రాలు' అంటారు. పాణిని మహర్షి చెవి దగ్గర శివుడు డమరుకాన్ని మోగించినప్పుడు మహర్షికి ఈ జ్ఞానం లభించింది.

పాణిని మహర్షికి శివుడి డమరుక నాదం నుండి 'మహేశ్వర సూత్రాలు' లభించినట్లు, శ్రీరామకృష్ణుల బోధలు విన్న మహేంద్ర నాథ్ ద్వారా 'శ్రీరామకృష్ణ కథామృతం' ఉద్భవించింది. మహేశ్వర సూత్రాలు భాషాశాస్త్రానికి ఆధారమైతే, తప్త జీవుల తాపాన్ని తీర్చేది కథామృతం. అమెరికాలో కథామృతం చదివి ప్రభావితమైన ఒక మహిళకు శ్రీరామకృష్ణులు దర్శనమిచ్చారు. అలాగే ఓ విదేశీ క్రైస్తవ మతస్థురాలు కథామృతం చదివి 'ఈ కథామృతానికి ముగింపు లేకుండా ఉంటే ఎంతో బాగుండేది' అని అభిప్రాయపడ్డారు. దీన్నిబట్టి కథామృత (డమరుకనాదం) ప్రభావం ఎంత దూరం వ్యాపించిందో అర్థమవుతుంది.

అందుకే, మనలో అజ్ఞానాన్ని అంతమొందించమనీ, అసురగుణాలను నివృత్తిచేయమనీ, త్రిగుణాలను త్రుంచమనీ, కథామృతపానంతో అమరత్వాన్ని ప్రసాదించమనీ పరమశివుని ప్రతిరూపమైన పరమహంసను ప్రార్థిద్దాం. ❖

ఓ దేవా! ఆధ్యాత్మిక సాధనలో మానవాళికి సహాయమొనర్చడానికి అవతరించిన అవతారమూర్తివి నీవు. మానవుల దుఃఖాలను తొలగించడానికి కరుణే రూపుదాల్చిన దైవం నీవు. - స్వామి వివేకానంద

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Sri+Ramakrishna+Prabha+February+2015**

* * *